समुद्री उत्पाद निर्यात विकास प्राधिकरण
(वाणिज्य एवं उद्योग मंत्रालय, भारत सरकार)
एम पी ई डी ए भवन, पनंपिल्ली एवन्यू
डाक पेटी सं. 4272, कोच्ची-682036, भारत

**The Marine Products Export Development Authority**

(Ministry of Commerce & Industry, Govt. of India)
MPEDA House, Panampilly Avenue
P.B. No. 4272, Kochi-682 036, India

फोन / Phone : 2311979, 2311901, 2311854, 2311803, 2313415, 2314468, 2315065
फैक्स / Fax : 91-484-2313361
E-mail : ho@mpeda.gov.in
Website : www.mpeda.com

ప్రెస్ రిలీజ్

**ఎగుమతి ఆధారిత సముద్ర ఉత్పత్తులు కోసం తమ కార్యక్రమాల్ని సమన్వయం చేయడానికి అవగాహనా ఒప్పందం పై సంతకాలు చేసిన ఎంపీఈడీఏ మరియు ఎన్‌సీడీసీలు.**

**కొచ్చి, ఫిబ్రవరి 23:** భాగస్వాములకు మెరుగైన విలువని తీసుకురావడానికి మత్స్య పెంపకం మరియు అనుబంధ రంగాలు యొక్క ఎగుమతి ఆధారిత ప్రయోజనాలలో తమ వివిధ కార్యక్రమాల్ని సమన్వయం చేయడానికి ద మెరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డవలప్‌మెంట్ అథారిటీ (ఎంపీఈడీఏ) మరియు నేషనల్ కోఆపరేటివ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌సీడీసీ)లు నేడు అవగాహనా ఒప్పందం పై సంతకం చేసాయి.

అవగాహనా ఒప్పందం పై శ్రీ కే.ఎస్ శ్రీనివాస్, ఛైర్మన్, ఎంపీఈడీఏ మరియు శ్రీ సందీప్ కుమార్ నాయక్, మేనేజింగ్ డైరక్టర్ , ఎన్‌సీడీసీలు నిన్న సాయంత్రం సంతకం చేసారు.

‘ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఎగుమతులు పై దృష్టి సారించడంతో సహా వివిధ కార్యకలాపాలు ద్వారా భాగస్వాములకు మెరుగైన విలువని తీసుకురావడానికి సముద్ర ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సాహించే ఆసక్తిలో ఉమ్మడిగా పని చేయడానికి మేము కావల్సినంత అవకాశాన్ని గుర్తించాము’ అని శ్రీనివాస్ అన్నారు.

సముద్ర ఉత్పత్తుల ఎగుమతి రంగంలో ప్రాథమిక ఉత్పత్తి మరియు కోతలు తరువాత నిర్వహణ కోసం ఉన్నత స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కోఆపరేటివ్స్‌కి సాంకేతిక విజ్ఞానాన్ని కేటాయించడానికి అవగాహనా ఒప్పందం ప్రకారం, ఎంపీఈడీఏ మరియు దాని సొసైటీలు (ఎన్ఈటీఎఫ్ఐఎస్‌హెచ్, NaCSA & ఆర్‌జీసీఏ ) మరియు ఎన్‌సీడీసీలు ఉమ్మడిగా కార్యక్రమాల్ని రూపొందిస్తాయి.

ఎంపీఈడీఏ మరియు దాని సొసైటీలు వివిధ రాష్ట్రాలలో ఉన్న అన్ని క్లస్టర్స్ జాబితాని ఎన్‌సీడీసీకి తెలియచేస్తాయి. ఎగుమతుల దృష్ట్యా పరిణామం మరియు సమూహాలు సాధించడానికి ఎన్‌సీడీసీ క్లస్టర్స్‌ని సంప్రదించవచ్చు. ఎన్‌సీడీసీ గుర్తించిన లేదా సహాయం చేసిన కోఆపరేటివ్స్ ద్వారా ఇది ఎగుమతుల్ని కూడా సమన్వయం చేస్తుంది.

వివిధ భాగస్వాముల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి, వారి కోసం విస్తరణ , చైతన్య కార్యక్రమాలు నిర్వహించడానికి , అవగాహనా సదస్సులు నిర్వహించడానికి రెండు పక్షాలు ఉమ్మడిగా పని చేస్తాయి.

This document was created using SOLID CONVERTER PDF. To remove this message, purchase the product at www.SolidDocuments.com

समुद्री उत्पाद निर्यात विकास प्राधिकरण
(वाणिज्य एवं उद्योग मंत्रालय, भारत सरकार)
एम पी ई डी ए भवन, पनंपिल्ली एवन्यू
डाक पेटी सं. 4272, कोच्ची-682036, भारत

**The Marine Products Export Development Authority**
(Ministry of Commerce & Industry, Govt. of India)
MPEDA House, Panampilly Avenue
P.B. No. 4272, Kochi-682 036, India

फोन Phone : 2311979, 2311901, 2311854, 2311803, 2313415, 2314468, 2315065
फैक्स Fax : 91-484-2313361
E-mail : ho@mpeda.gov.in
Website : www.mpeda.com

భాగస్వాములు ఎప్పటికప్పుడు గుర్తించిన వివిధ రకాల విధానాలు ద్వారా ఉత్పత్తులు, సాంకేతికతలు, ప్రక్రియలు, విజ్ఞానం మరియు సేవల్ని భారతదేశం మరియు అంతర్జాతీయ మార్కెట్లకు చూపించడానికి ఎంపీఈడీఏ మరియు దాని సొసైటీలు మరియు ఎన్‌సీడీసీలు సన్నిహితంగా పని చేస్తాయని కూడా అవగాహనా ఒప్పందం ఊహించింది.

ఎగుమతుల లక్ష్యాల్ని మరియు ప్రభుత్వం ఏర్పర్చిన రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యాల్ని సాధించడానికి అవి కలిసి పని చేస్తాయి.

ఈ విభాగాలలో అమలుచేయడానికి జరిగే ఖర్చులు మరియు సహకారాన్ని ఎన్‌సీడీసీ మరియు ఎంపీఈడీఏ మరియు దాని సొసైటీలు తమ ఆర్థిక సహాయ స్కీంలు యొక్క సంబంధిత సమర్థవంతమైన ఏర్పాట్లు ద్వారా భరిస్తాయి.

ఎంపీఈడీఏ మరియు ఎన్‌సీడీసీలకు చెందిన ప్రతినిధులతో కూడిన జాయింట్ కోఆర్డినేషన్ కమిటీ (జేసీసీ) ఏర్పాటు చేయడానికి రెండు పక్షాలు అంగీకరించాయి. ఈ కమిటీ యొక్క సూచన నియమాలు ఇరు పక్షాల స్కీంలు మరియు కార్యక్రమాలకు అనుగుణంగా ఈ అవగాహనా ఒప్పందం క్రింద కార్యకలాపాల్ని ప్రణాళిక చేయడం, పర్యవేక్షించడం మరియు సంగ్రహించడం. జేసీసీ కనీసం మూడు నెలలకు ఒకసారి సమావేశమవుతుంది మరియు అభివృద్ధిని క్రమానుగతంగా పర్యవేక్షిస్తుంది మరియు సమీక్షిస్తుంది.

జేసీసీ నిర్ణయాల్ని మరియు ఈ అవగాహనా ఒప్పందం యొక్క లక్ష్యాల్ని నిర్వహించడానికి మరియు అమలుచేయడానికి ఎంపీఈడీఏ మరియు ఎన్‌సీడీసీలు నోడల్ అధికారుల్ని నామినేట్ చేస్తారు.

యూనియన్ వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ క్రింద ఎంపీఈడీఏ, ఆర్థిక సహాయం చేయడం, సంస్థల్ని నమోదు చేయడం, ప్రామాణాలు మరియు వివరణలు స్థిరపర్చడం, సముద్ర ఉత్పత్తులు తనిఖీ చేయడం, ఎగుమతుల్ని క్రమబద్ధం చేయడం, భారతదేశం వెలుపల సముద్ర ఉత్పత్తుల మార్కెటింగ్‌ని మెరుగుపర్చడం మరియు ఎగుమతుల గణాంకాల్ని సేకరించడం వంటి కార్యకలాపాలు శ్రేణి ద్వారా సముద్ర ఉత్పత్తుల ఎగుమతి రంగాన్ని ప్రోత్సహించడానికి ఒక నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది.

This document was created using SOLID CONVERTER PDF
To remove this message, purchase the product at www.SolidDocuments.com

समुद्री उत्पाद निर्यात विकास प्राधिकरण
(वाणिज्य एवं उद्योग मंत्रालय, भारत सरकार)
एम पी ई डी ए भवन, पनंपिल्ली एवन्यू
डाक पेटी सं. 4272, कोच्ची-682036, भारत

The Marine Products Export Development Authority
(Ministry of Commerce & Industry, Govt. of India)
MPEDA House, Panampilly Avenue
P.B. No. 4272, Kochi-682 036, India

फोन / Phone : 2311979, 2311901, 2311854, 2311803, 2313415, 2314468, 2315065
फैक्स / Fax : 91-484-2313361
E-mail : ho@mpeda.gov.in
Website : www.mpeda.com

ఉత్పత్తి, ప్రక్రియ, మార్కెటింగ్, భద్రపర్చడం, వ్యవసాయ ఉత్పత్తి ఎగుమతి, దిగుమతులు, ఆహార పదార్థాలు, పారిశ్రామిక సరుకులు మరియు సహకార సూత్రాలు పై పశువులు కోసం ప్రణాళిక చేయడానికి మరియు కార్యక్రమాల్ని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక అభివృద్ధి ఆర్థిక సంస్థ ఎన్సీడీసీ.

This document was created using SOLID CONVERTER PDF
To remove this message, purchase the product at www.SolidDocuments.com